ప్రతి మగాడి విజయం వెనకా ఒక స్త్రీ వుంటుంది అని ఎవరన్నారోగాని (అది ఒక స్త్రీయే అని వుంటుందని కాంతారావు అనుమానం) అది సగం నిజం.

అసలు విజయం అన్నది ఆ మగాడికి వున్నా లేకపోయినా అతని వెనక ఓ స్త్రీ మాత్రం ఖచ్చితంగా వుంటుందనీ, అలావున్న ఆ స్త్రీమూర్తి చేతిలో ఎ.కె. ఫార్టీ సెవన్ గన్‌లా ఒక అప్పడాల కర్రో, ఒక అట్లకాడో

న్నాడు. పెళ్ళయిన తర్వాత— నాలుకకు రెస్టూ, మనసుకీ పదునూ పెట్టుకుంటూ, వేళకింత తింటూ, గుట్టుగా వెట్టుకొస్తున్నాడు కాంతారావు.

మరి మాణిక్యం ఎప్పుడూ అతని వెనకే వుంటుంది గదా! చేతిలో ఏ ముంటాయో కనపడదు వెనక నుంచి

"ఆ" అన్నాడు తూనీగ రెక్కలల్లార్చినట్టు శబ్దం చేస్తూ!

"మనం 'వమెరికా' వెడదాం!" మాణిక్యం గోముగా అడిగింది.


(ఈ గోముగా అన్న పదానికి అర్థం వెదుకుదామని కాంతారావు చాలా కాలంగా ప్రయత్నించి విఫలుడయ్యాడు)

మాణిక్యానికి 'అ' అక్షరాన్ని 'వ'గానే పలుకుతుంది. ఆవిడ అలవాట్లు ఇంకా చాలా వున్నాయి.

"అమెరికానా?" అదిరిపడి అన్నాడు కాంతారావు.

# వా! వా! వమెరికా

–గంటి రమాదేవి



వుండితీరాలని అని కూడా అనుకుంటూవుంటాడు కాంతారావు.

కాంతారావు వెనకాలే మాణిక్యం నిలబడి వుంది— ఆమె కనీసం రెండడుగుల దూరంలో వుంది. అయినా అతనికి ఆ బరువు ద్యోతకమవుతూ వుంది.

"ఏవండీ" అంది గొంతులో మృదుత్వాన్ని తెచ్చిపెట్టుకుంటూ మాణిక్యం.

"ఎందుకు! ఇంట్లో సరుకులయిపోయాయా? నిన్ననే ఓ మణుగు మిఠాయికి, అరమణుగు మురుకులకీ, ఇంకా మిగిలిన తినుబండారాలకు కావాలసినవి తెచ్చి పడేశానుగా! అప్పుడే గుటుక్కాయ స్వాహా చేశావా?"

ఈ మాటలు కాంతారావు మనసులోనే అనుకు

కాంతారావు చేతులెత్తేశాడు. ఆ మధ్యాహ్నానికి మాణిక్యం బాంకు నుంచి తన వాటా పొలం అమ్మగా వచ్చిన ఇరవై అయిదువేలు తెచ్చి కాంతారావు ... రాగానే సంబరంగా చెప్పింది.

"వా వమెరికానే!— వలా వదిరి పడ్డారేం?" మాణిక్యం మెల్లగా అన్నా మాటలు, మిసైల్స్‌లా కాంతారావు పేద చెవుల్ని తాకాయి.

"చాలా ఖర్చవుతుందేమో?" అనుమానంగా


అన్నాడు.

"మీకన్నీ వనుమానాలే! పొలం వమ్మిన నా డబ్బుందిగా?"

"ఆ పాతిక వేలు చాలవేమో!"

"వట్లకాడతో నెత్తిన పొడుస్తా— వమెరికా మన వమలాపురానికెంత దూరం?"

"ఓ పదివేల మైళ్ళు అనుకుంటా—"




"వంటే రామా, పోమా ఖర్చై వేల మైళ్ళు. వంటే మన వూరి నుంచి వదిలాబాదు ఖర్చైసార్లు వెళ్ళివట్టు— వదిలాబాదు టిక్కెంటెంత? ఓ రెండొందలు—వవునా— ఖర్చై రెండొందలు నాలు గువేలు— వాకూ, మీకూ కలిపి ఎవిమిదివేలు— ఇంకా పదిహేమ వేలుంటాయి కదా?—"

అమెరికాకు రైళ్ళు, బస్సులూ వుండవవి విమావంలో వెళ్ళాలవి దానికి చాలా ఖర్చవుతుందవి వెబుదామవి అమకువి మానేసాడు కాంతారావు— మాణిక్యం ఈసారి నిజంగా అట్లకాడతో పొడుస్తుంది. ఇది అమభవమే

"అద్సరే! మనకక్కడ ఎవరూ తెలీదుగదా? ఎక్కడుంటాం?"

"మీది మరీ చోద్యం! వక్కడ ఓటల్సు వుండవా?—"

"వుంటాయి— చాలా ఖరీదు అనుకుంటా—"

మాణిక్యం ఓసారి ముక్కులు రెప్పగొట్టబడ్డ ఆబోతులా "బుస్" మనిపించి అంది.

"మీ దయ్యిద్రం పొడుకాను! ఎడ్డెం వంటే తెడ్డెం వంఛారేమిటండీ! వక్కడ మనుషులుండరా ఏమిషీ? ఓటల్లు ఖరీదైతే ఏ బస్టాండులోనో రైలు స్టేషన్ ప్లాట్‌ఫారం మీదనో రెండు రూములు వదుం వాలిస్తేపోయే! తెల్లారితే పంపుకాడ దంతధావనాలు చేసి, బడ్డీ కొట్లో వేడి వేడి ఇడ్లీ తిని, కాఫీ తాగి వూరు చూత్తాలికి రిక్షా ఎక్కుతాం. మీకు వన్నీ భయాలే—" రకరకాల భాషా విశేషణాలతో అంది మాణిక్యం— అది ఆమెకున్న ఇంకో అలవాటు.

కాంతారావుకు మిడ్రిగుడ్లు పడ్డాయి.

"అది కాదే మాణిక్యం! అక్కడికందరూ అరిస్టోక్రాడ్‌లు, రిచ్చు మనుషులు వెడతారే—" నెమ్మదిగా అన్నాడతను.

"ఏంటే? వరిష్టో కేడ్‌లా? మనం తక్కువ వాళ్ళవా? వాళ్ళ మొహాలు మండా? ఈ వరిష్టం వెధవలకు మవమేం వడ్డం పడ్డమా? వరిష్టో కేట్లుట! వరిష్టోకేట్లు! ఇంకో మాటన్నావంటే— రొచ్చు మమషులా! మనం తక్కువ రొచ్చులమా? —"

కాంతారావు చెవులు మూసుకున్నాడు.

"వల్లా చెవులు మూసుకుంటావే మరీ ముదనష్టంగా! నేను వమెరికా వెళ్ళడం నీ కిష్టం లేదూ— వయినా పొలం వమ్మిన డబ్బు నాదేగందా?—"

"మాణిక్యం! అమెరికాలో అంతా ఇంగ్లీషే. అక్కడ తెలుగు ఎవరికీ రాదే—"

మాణిక్యం మొహంలో సందేహం చూసి కాంతారావు పుంజుకున్నాడు.

"అక్కడ ఇంగ్లీషు నాకే అర్థం కాదు—"

కాంతారావు మాటలకి మాణిక్యం రుద్రమదేవిలా అయి అంది "నేనేం తక్కువ చదూకున్నానా? మా నాన్న నాకింగ్లీషు నేర్పిచ్చాడు. ఎయిత్ క్లాసు ఫొస్టున ప్లాసయ్యాను— నాకు ఇంగ్లీషు రాదా?— నాకు ఇంగ్లీషు బాగా వచ్చండీ— ఇంగ్లీషులు ఫొస్టు మార్కు నాదే స్కూలులో—"

కాంతారావు ఆ వాగ్దాటికి నోరు



# విశ్వనాథ్ మౌనం

'శంకరాభరణం' చిత్రం తో తెలుగు చిత్రం బావుటాన్ని ఖండ ఖండాంతరాల్లో ఎగురవేసిన కె.విశ్వనాథ్ వరుసగా 'సాగర సంగమం', 'స్వాతిముత్యం' లాంటి ఆణిముత్యాలను చిత్రాలుగా తీసి 'ఇది తెలుగు చిత్రం' అని గర్వించదగ్గ స్థాయిలో తన స్టాండర్డు నిరూపించుకున్నారు. ఆ తరువాత స్వాతికిరణం, ఆపద్బాంధవుడు ఫెయిల్యూర్స్‌తో డిసెపాయింట్ అయిన విశ్వనాథ్ 'సిరిమువ్వల సింహనాదం' చిత్రం విడుదలకాకుండా ఆగిపోవడంతో మరీ మాన్పడిపోయాడు. ప్రస్తుతం పూర్ణోదయవారి చిత్రం గురించి డిస్కషన్స్ జరుగుతున్నా, ఏ కథని హేండిల్ చేయాలన్నా, ఏ నటుడ్ని హేండిల్ చేయాలన్నా భయపడిపోతున్నాడు. అందుక్కారణం. ఎదురయిన అనుభవాలు. బట్ జాతి వజ్రం జాతి వజ్రమే. కళాతపస్వి మళ్ళీ చైతన్యవంతుడు కావాలి. మరిన్ని కళాఖండాల్ని ప్రపంచానికి అందించాలి.

—సాయిరాం

మూసేసాడు.

"అక్కడ నీలాటి బొట్టుపెట్టుకున్న వాళ్ళని 'డాష్ బస్టర్స్' అన్న రౌడీలు కొడతారట—"

"ఎవన్ను కొడతారా? వాడికెన్ని గుండెలు? చెవడాలెక్కదీస్తాను. ధాతూ బొస్టర్లట! ధాతూ బొస్టార్లు. నేనంటే చిన్నప్పుడు మా మాస్టార్లకే హడల్! ఈ బొస్టార్లకి భయపడతానా?—"

మాణిక్యం మామూలుగా వుంటేనే కాంతారావు పీమపీమ అంటూ వుంటాడు. ఇంక రైజింగ్‌లో వుంటే గుండెదడే!

"సరే! మాణిక్యం! మనం వమెరికా వెడదాం. సరే అమెరికా వెడదాం. హోటల్ ధరలెక్కువుంటే ఏ అయ్యో ఇంటి అరుగుమీదో నడుం వాలుద్దాం. అంతగా ఏ బస్టుస్టాండులోనో, రైలు ప్లాటుఫాం మీదో గడిపేద్దాం. రిక్షాలో వూరంతా చూసి మళ్ళీ మన అమలాపురం విమానమెక్కి వచ్చేదాం.— కాని నా భయం ఒక్కటే— పొరపాట్న నువ్వు మారిపోతే ఎలా ఇంటికొస్తావ్?—" కాంతారావు తెలివిగా అడిగాడు.

"నా కింగ్లీసు వచ్చుగదా? నే నంతో ఇంతో చదూకున్నానని మర్చిపోయినట్లున్నావు. నాది పాత థర్డ్‌ఫారం ఇప్పుడు ఎం.కాం.తో సమానం. హ్హ—" అని హుంకరించింది మాణిక్యం.

కాంతారావు చేతులెత్తేసాడు.

"ఒప్పుకున్నాను మాణిక్యం! నీ పాత థర్డ్‌ఫాం ఇప్పటి ఎం.కాం.తో సమానం. మంచి పునాది చదువుకదా నువ్వు చదివింది— అట్లాసు తీసుకుని ఎక్కడెక్కడ తిరగాలో నిర్ణయించు..." అన్నాడు.

ఆ రోజు మధ్యాహ్నానికి మాణిక్యం బ్యాంకు నుంచి తన వాటా పొలం అమ్మగా వచ్చిన ఇరవై అయిదువేలు తెచ్చి ఇంట్లో పెట్టేంది.

కాంతారావు సాయంత్రం ఇంటికి రాగానే సంబరంగా చెప్పింది.

"ఏవండీ! మూసేసాను. మొత్తం వమెరికా వంతా మూసేహాను."

"అప్పుడే!" ఆశ్చర్యంగా అన్నాడు కాంతారావు.

"వణ్ణం వంతా వుడికిందాని ఓ మెతుకు నొక్కితే చాలదూ— వట్లాసులో మనం చూడవలసిన ప్రదేశాలు గుర్తు పట్టాను. మరీ వమెరికా వంత చిన్నదేంటండి?—"

"అట్లాసులో అల్లాగే వుంటుందిగాని, ఏ ఏం వూర్లు చూడాలనుకుంటున్నావు—" కాంతారావు కుతూహలంగా అడిగాడు.

ముందు "చాకలి పాలెం— తర్వాత కొత్తపార్కు, తర్వాత కోడి—వా—పో—వ తర్వాత లాసు—"

కాంతారావు ఆశ్చర్యంగా అడిగాడు— "ఇవన్నీ అమెరికాలో వున్నాయా?"

"నాకంత తెలివితేటలు లేవనుకున్నారా? నాకూ ఇంగ్లీషు డిక్షనరీ చూడ్డం వచ్చు— వట్లాసులో వున్న వూరి పేర్లకి నేనెంతో తెలివిగా మీనింగులు చూసాను. వమెరికా ప్రెసిడెంట్ వుండే వాషింగ్‌టవును— వంటే చాకలిపాలెం— న్యూపార్కు, వెధవ న్యూఓర్కు వని తప్పు ప్రింటు చేసాడు— కొత్తపార్కు— చిక్—వా—గో— కోడి—వా—పో— ఇలా కనిపెట్టేసాను— కాని ఇవేం పేర్లండీ బాబూ! ఒక్క చాకలి పాళెం తప్ప వన్నీ తుక్కు పేర్లే—

కాంతారావు భళ్ళుమని నవ్వాడు— విరగబడి నవ్వాడు. భయం మరిచిపోయి నవ్వాడు. కళ్ళమ్మట నీళ్ళొచ్చేదాకా నవ్వాడు.

"ఏం— నవ్వులాటగా వుందా?" అన్న పిడుగు లాటి మాటతో, కాలుతున్న పెనం మీద నీటి చుక్కలా ఇగిరిపోయింది అతని నవ్వు—

"సారీ—సారీ— మాణిక్యం! పొరబాటయింది. నువ్వే రైటు. ఆ అమెరికా వాళ్ళవి తుక్కు పేర్లే— వాషింగ్‌టవును, చిక్ఆగో— న్యూయార్క్ సారి న్యూ పార్క్— ఇంకా లాసు ఏంజిల్సు— నష్ట దేవతలుండే నగరం లాసు ఏంజిల్సు—"

"వలా రండి దారికి— వూ— మాణిక్యవా— మజాకానా? ఎంత వమెరికా వయితే మాత్రం— ఈ మాణిక్యం ముందా కుప్పిగంతులు—" అంది గర్వంగా ఫీలవుతూ.

కాంతారావు ఎప్పటెలా దిక్కు చచ్చిపోయాడు.


మర్నాడుదయం లేవగానే మాణిక్యం దబదబా



## ఎల్ ఆర్ ఈ...

మిణుకు మిణుకు చీకట్లో 'ఎల్.ఆర్.ఈశ్వరి' రీసెంట్‌గా అమెరికా టూర్ వెళ్ళినప్పుడు 'స్వరమాధురి'తో కలిసి ఎల్.ఆర్.ఈశ్వరి పాటలకు విశేషమైన ఆదరణ లభించడంతో తమిళనాడులో మళ్లీ ఎల్.ఆర్. క్రేజీ పెరిగింది. 'సెక్సీ'గా డాన్సు చేస్తూ పాటలు పాడే తను, ఆ సెక్సీ ఎక్స్‌ప్రెషనూ... 'డాన్సు' చేయకుండా పాడలేనంటుంది.

— సాయిరాం





## పిల్లాడు

"మా ఆయన మరీ రోజు రోజుకీ చిన్న పిల్లాడయిపోతున్నాడే'

"ఎందుకు?"

"ఎందుకేమిటి? ఒక దెబ్బేస్తే గానీ ఏ పనీ చెయ్యట్లేదు".

— జి.లలిత (ఒంగోలు

కాంతారావు దగ్గరికెళ్ళి, "ఇవాళ వమెరికా టిక్కెట్లు పట్టాండి—" అంది ఇరవై అయిదువేలువున్న పంచీ అందిస్తూ—

కాంతారావు గతుక్కుమన్నాడు.

"ఇక్కడ అమెరికా టిక్కట్లమ్మరు?"

"పోనీ రాయిమండ్రిలోనో, కాకినాడ్లోనో— వంతగా వయితే విజీవాడలోనో పట్టండి—" అంది వేడెక్కిపోతూ.

"అక్కడా దొరకవు. ఒక్క హైద్రాబాదులో దొరుకుతాయి—" అన్నాడు.

"ఐద్రాబాదులోనా? వయితే నేనూవస్తా—" మాణిక్యం సంబరంగా అంది.

ఆ రాత్రే కాంతారావూ, మాణిక్యవూ హైద్రాబాదు బస్సెక్కారు.

కాంతారావుకు తెలుసుగాబట్టే, 'ఎయిర్ ఇండియా' ఆఫీసుకు ఆటోలో తీసుకువెళ్ళాడు మాణిక్యాన్ని.

మాణిక్యం మాట కాదంటే ఏమవుతుందో అతనికి తెలుసు. అనుభవం మీద తెలియాలి తప్ప, తను చెబితే అర్థం చేసుకోదని, పైగా తనమీద విరుచుకు పడుతుందని ఆ అర్భకుడికి అనుభవమే—

పదిన్నరకు 'ఎయిర్ ఇండియా' ఆఫీసు తెరిచారు. తెల్లటి యూనిఫారాల్లో స్టాఫ్ లోపలికి వచ్చారు.

మాణిక్యం అసహనంతో కదులుతోంది. "ఏంటండీ! వీళ్ళ ఇదీ— టెక్కట్లమ్ముకునే వాళ్ళలా కాకుండా ఏదో పెద్ద వాఫీసర్లలా ఏంటాపోజులు—"

"నాకేంతెలుసు మాణిక్యం— మవ్వే అడుగు?" కాంతారావు ముసిముసిగా నవ్వుతూ అన్నాడు.

"వడుగుతా! వడుగుతా" అని గొణుక్కుంటూ, మాణిక్యం కౌంటర్లో తన డబ్బు పంచి వుంచి, "నాకూ, మా వాయనకీ రెండు టిక్కెట్లెయ్—" అంది గరగరగా

"ఎస్. మేడమ్—" కౌంటర్లో కూర్చున్నతను అతి మర్యాదగా అన్నాడు.

"రెండు టిక్కెట్లు— ఇదిగో డబ్బు— పాతికేలు—" గర్వంగా అంది మాణిక్యం.

"ఎక్కడికి?"

"వమెరికా?"

"వాట్—"

"వమెరికా! వమెరికా— ఎప్పుడా పేర్లినలేదా?" అంటూ కాంతారావు కేసి తిరిగి— "ఈన కూడ వరిష్ట కేడ్ కాదులా వుంది. మువ్వు చెప్పు—" అని అరిచింది. మాణిక్యం కాంతారావు వైపు చూస్తూ.

కాంతారావు వచ్చేలోపలే, కౌంటర్లో వ్యక్తి, మాణిక్యం అంతరంగం గ్రహించినట్టున్నాడు.

"ఓ మేడమ్! అమెరికా! ఏ సిటీ—" పొలైట్‌వెస్ వుట్టిపడుతూ అడిగాడు.

"సిటీ—సిటీ— ఆ—వాషింగ్ టవుమ—" టక్కున అంది మాణిక్యం. సమయానికి ఆ పేరు గుర్తుకు రావడం తన మేధాశక్తికి చిహ్నమని సంబరపడుతూ.

"మీ పాస్‌పోర్ట్—" అడిగాడతను—

"ముందు టిక్కట్లెయ్యి—"

"పాస్ పోర్ట్—"

"ఏరా! తిక్కగా వుందా— డబ్బులిమకుని టిక్కెటెయ్యి—" చిరాగ్గా అంది మాణిక్యం.

"కుదర్దు— అలా కుదర్దు— పాస్‌పోర్టు చూపించాలి—"

మాణిక్యానికి అరికాలి మంట నెత్తికెక్కింది. కౌంటర్లో చెయ్యిపెట్టి, ఆ వ్యక్తి కాలర్ పట్టుకుని ఝాడించి అంది—

"నేనేమయినా వూరికే ఇమ్మన్నానా? ఇరవై అయిదువేలు కరాకు రూపాయిలిచ్చినా? ఏంటి తిరకాసు— టిక్కట్టెత్తావా లేపోతే పంబ రేగుద్ది—"

హాలంతా అదిరిపోయేట్టు పిడుగుల్లా వినపడుతున్నాయి మాణిక్యం మాటలు.

కాంతారావు వులిక్కిపడ్డాడు. మాణిక్యం ఇలాటి 'రేజ్'లోకి వెళ్ళిపోవడం మామూలే— అదీ స్వంత వూర్లో, స్వంత మనుషుల మీదే అనుకున్నాడు— కథ అడ్డం తిరిగింది. స్వయంగా తెలుసుకుంటుదనుకున్నాడు— కానీ ఇలా అయిందేమిటీ! పాస్‌పోర్టు కావాలని తనకీ తట్టలేదు. మాణిక్యం ప్రతాపం ఇతరుల మీద వుంటుందా!

ఈ లోపల కౌంటర్లో వ్యక్తి "హెల్ప్—హెల్ప్—" అని అరవడం, మిగిలిన జనమంతా ఒక్కుమ్మడిగా, ఆ నిర్భాగ్యుడిని మాణిక్యాన్నించి వదలించడం జరిగింది.

విసవిసా బయటికి వచ్చింది మాణిక్యం. చాలా చిరాగ్గా వుంది.

నసుగుతూ అడిగాడు మాణిక్యాన్ని— "మరి అమెరికా ప్రయాణం—"

"ఇంకా వమెరికానా? వమెరికా లేదు వద్యాన్నవూ లేదూ—" ముక్కు పుటాలెగరేస్తూ, వుక్రోషంతో అంది మాణిక్యం.

*



## రోజా అంతర్యం?

'ప్రేమ తపస్సు' చిత్రంతో 'నటి'గా పరిచయం అయిన రోజా మళ్ళీ ఆ చిత్ర దర్శకుడు డా. శివప్రసాద్ చిత్రంలో నటించకపోవడానికి కారణం ఏమిటి. నువ్వు డేట్స్ ఇస్తే వెంటనే బిజినెస్ అయిపోయి డైరక్టర్‌కే హెల్ప్‌గా వుంటుంది కదా అని అడిగితే 'ఇస్తే బాగానే వుంటుంది కానీ డేట్స్ కుదరొద్దూ?' అంది విరునవ్వుతో.

—సాయిరాం

